# RESEARCH METHODOLGY - (2021 - 2022)

2/24

# విద్యార్థులను ప్రోత్సహించాలి

**ఓయూ ప్రొఫెసర్ డా.పాట్రిక్**




కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

**దిశ, చార్మినార్ :** డిగ్రీ స్థాయిలోనే విద్యార్థులలో పరిశోధన పట్ల ప్రోత్సహించి, వారిని భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధ్యాపకులదేనని ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డా.పాట్రిక్ అన్నారు. పరిశోధన, నివేదిక తయారీ అనే అంశంపై కామర్స్, మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఓయూ నుంచి వక్తగా పాల్గొన్న పాట్రిక్ మాట్లాడుతూ..భావవ్యక్తీకరణ, బృందంలో కలిసి పనిచేసే నేర్పు, విమర్శనాత్మకంగా ఆలోచించి, సృజనాత్మక శక్తి కలిగిన విద్యార్థులకు భవిష్యత్తులో అద్భుతమైన అవకాశాలున్నాయన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.బాలభాస్కర్ మాట్లాడుతూ..ఇలాంటి సదస్సులు అటు అధ్యాపకులకు, ఇటు విద్యార్థులకు కూడా మార్గదర్శకంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో విభాగ అధ్యక్షుడు డా.రత్న ప్రభాకర్, డా.శ్రీధర్, నిర్వాహకులు డా.ఝాన్సీ రాణి, డా.మల్లికార్జున్, జయ కాగడా తదితరులు పాల్గొన్నారు.

# సృజనాత్మకత ఉంటే అద్భుత అవకాశాలు

చార్మినార్: డిగ్రీ స్థాయిలోనే విద్యార్థుల్లో పరిశోధన పట్ల అభిలాష కలిగించి వారిని భవిష్యత్ శాస్త్రవేత్తలుగా మలచాల్సిన బాధ్యత అధ్యాపకులదేనని డాక్టర్ పాట్రిక్ అన్నారు. పరిశోధన, నివేదిక తయారీ అనే అంశంపై కామర్స్, మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి వక్తగా పాల్గొన్న పాట్రిక్ మాట్లాడుతూ.. భావ వ్యక్తీకరణ, బృందంలో కలిసి పనిచేసే నేర్పు, సృజనాత్మక శక్తి కలిగిన విద్యార్థులకు భవిష్యత్‌లో అద్భుత అవకాశాలు ఉన్నాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాలభాస్కర్, విభాగ అధ్యక్షులు డాక్టర్ రత్న ప్రభాకర్ ఉన్నారు.


Sat, 09 April 2022
https://epaper.sakshi.com/c/67332567